విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 29, జూలై 2025

ఎండిపోతున్న పంటలకు సంక్షేమ ఫలాలిచ్చి ఆదుకోవాలి

- ప్రత్యామ్నాయ విత్తనాలు ఉచితంగా అందించాలి
- ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప్ప యాదవ్

విశాలాంధ్ర-శింగనమల : ఎండిపోతున్న రైతుల పంట పొలాలకు సంక్షేమ ఫలాలు అందించి రైతులకు, కౌలు రైతులకు, సాగుకు సరిపడు ప్రత్యామ్నాయ విత్తనాలు ఉచితంగా అందించాలని ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో శింగనమల మండల తహాశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ 2025 ఖరీఫ్ కాలం రెండు నెలలు అయినా పదునుకాక, అరకొర పదునులోనే రైతులు, కౌలు రైతులు, పంటలు సాగు చేసి సరిగా మొలకెత్తక తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. పదును లేక విత్తనాలు, ఇంట్లోనే ఉంచుకోని మేఘాల వైపు ఎదురుచూస్తున్నారన్నారు. రైతులు, కౌలు రైతులు, మైక్రో ఫైనాన్సియర్ల దగ్గర అధిక వడ్డీలకు అప్పు చేసి కుప్పలు పోసి సాగు ఖర్చులు, కుటుంబ సమస్యలు, అనారోగ్య సమస్యలతో ఆర్థికంగా చితికిపోయారని పేర్కొన్నారు. అప్పులు చేసి పంటలు సాగు చేస్తున్నా ప్రకృతి వైపరీత్యాలతో చీడపీడలతో అరకొర పండిన పంటలకు కూడా గిట్టుబాటు ధర లేక కుదేలవుతున్నారన్నారు. ఖరీఫ్ ప్రారంభమై 2 నెలలు అవుతున్నా చినుకుజాడలేదన్నారు, ప్రభుత్వాలు కరువు మండలాలుగా ప్రకటించి కరువు సహాయక చర్యలకు పూనుకోవాలన్నారు. రైతులకు ఉచితంగా ప్రత్యామ్నాయ విత్తనాలు అందించి ఆదుకోవాలన్నారు. బ్యాంకు అధికారులు రైతులకు అందించే సంక్షేమ ఫలాలను పాత అప్పులకు జమచేయకుండా రైతులకు అందించాలని, భూమిలేనినిరు పేదలకు భూపంపిణీ ద్వారా రెండు హెక్టార్లను పంచాలన్నారు. పంట నష్టపరిహారం ప్రకటనలు తప్ప రైతులకు అందడం లేదన్నారు. ప్రభుత్వం కనీసం ఉచిత పంటల బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే రైతుల తరపున చెల్లిం చాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోతే నష్టపోయిన 15 రోజుల్లోనే పంట నష్టపరిహారం, పంటల బీమా పరిహారాన్ని అందించాలని, అన్నదాతసుఖీభవ తక్షణమే రైతులఖాతాలో జమచేయాలని, రైతులకు పూర్తిగా ఉపశమనం కలగాలంటే ఒకేసారి రైతులు తీసుకున్న అన్ని రుణాలన్నీ మాఫీ చేసి తిరిగి కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తాసిల్దార్ శేషారెడ్డికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మధుయాదవ్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి చికెన్ బాషా, రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్, బయన్న, వ్యవసాయ కార్మిక మండల కార్యదర్శి మునిస్వామి, సీపీఐ సీనియర్ నాయకులు, వెంకటరెడ్డి, నారప్ప, శ్రీనివాసులు, అదెన్న, హాజీపీరా, మునెయ్య, రమణయ్య, ఆదినారాయణ, రామాంజినే యులు, లక్ష్మీ, తులశమ్మ, రాజ్యలక్ష్మి, నారమ్మ, ఈరమ్మ, రామక్రిష్ణ, బాలిరెడ్డి పాల్గొన్నారు.

దేశ సేవలో అగ్రభాగాన జనసేవా దళం

సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ జాఫర్

విశాలాంధ్ర-శింగనమల : దేశసేవలో అగ్రభాగాన జనసేవా దళం ఉందని సీపీఐ సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ జాఫర్ అన్నారు. సోమవారం బుక్కరాయసముద్రం మండలం రాఘవేంద్ర సీపీఐ కాలనీలో జన సేవా దళ్ శిక్షణ శిబిరాన్ని సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కామ్రేడ్ సంతోష్ కుమార్ అధ్యక్షత వహించగా, జాతీయ ఇన్‌స్ట్రక్టర్ కే. మురళి కృష్ణ, రాష్ట్ర ఇన్‌స్ట్రక్టర్ వి.జాన్సన్ బాబు నేతృత్వంలో శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ జాఫర్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ దేశసేవలో అగ్రస్థానంలో నిలిచే ప్రజాయోధులు 'జనసేవా దళం' ద్వారా తయారవుతారని, ప్రజాసేవకు తన జీవితాన్ని అంకితమిచ్చిన కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు సేవలు మనందరికీ ఆదర్శమన్నారు. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసిస్తూ యంగ్ కమ్యూనిస్టు లీగ్ స్థాపించి విద్యార్థి లోకాన్ని మతోన్మాద శక్తుల నుంచి రక్షిస్తూ చైతన్యపరిచిన నాయకుడని, ఆయన నిర్మించిన జనసేవా దళం నేడు కమ్యూనిస్టు ఉద్యమానికి, యువతకి ప్రజలలో మమేకమయ్యే వేదికగా మారుతోందని పేర్కొన్నారు. శ్రమజీవుల సమస్యలపై స్పందించడం, విపత్తు సమయంలో సహాయక చర్యలు, ఆరోగ్య శిబిరాలు, రక్తదానం, పారిశుద్ధ్య కార్యక్రమాలు,సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం రాజకీయంతో పాటు ప్రజల మధ్య సామాజిక బాధ్యతతో పని చేయాలన్న ఆశయంతో 'జనసేవా దళ్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. సేవే సమాజాన్ని మార్చే మార్గమని, సిపిఐ ప్రజల కోసం నిరంతరం ఉండే పార్టీఅన్నారు. ప్రతి బస్తీ, ప్రతి గ్రామం, ప్రతి వార్డులో ప్రజల సమస్యలపై స్పందించే బృందంగా ఎదగాలన్న లక్ష్యంతో సేవాదళం పని చేస్తోంది. ముఖ్యంగా యువత చురుకుగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి తలారి నారాయణ స్వామి ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి పద్మావతమ్మ అధ్యక్షులు పార్వతీ ప్రసాద్, నాయకులు జానికి, యశోదమ్మ, ఏపీ రైతు కౌలు సంఘం జిల్లా నాయకులు రామాంజనేయులు నియోజకవర్గ నాయకులు ఆనంద్ బండారు రామాంజనేయులు, వెంకట రాముడు, రామాంజనేయులు, గార్లదిన్నె మండల కార్యదర్శి రాముడు శాఖ కార్యదర్శి సుంకన్న, పెద్ద తిరుపతయ్య, సరళాదేవి, కార్యదర్శి సద్దాం భాష, సిపిఐ నాయకులు కార్యకర్తలు, యువజన సంఘాల ప్రతినిధులు, మహిళా కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్లు వాడితే కఠిన చర్యలు

విశాలాంధ్ర-ఉరవకొండ : ప్లాస్టిక్ కవర్లు వాడితే కఠిన చర్యలు తప్పవని ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ హెచ్చరించారు. సోమవారం పట్టణంలో పలు దుకాణాలను, హోటళ్లు, బేకరీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించిందని, దీనిని ప్రతి ఒక్కరు కూడా అమలు చేయాలన్నారు. ఇప్పటికే పలుమార్లు హెచ్చరించినా కొందరు ప్లాస్టిక్ కవర్లు వాడుతున్నారని తెలిపారు. ప్లాస్టిక్ కవర్లు వాడుతున్న పలు దుకాణదారులకు పెనాల్టీ వేసినట్లు తెలిపారు.

ఇన్‌చార్జి ఎంపీడీవోగా యోగానంద

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండల పరిషత్ అభివృద్ధి అధికారి దాస నాయక్ ప్రభుత్వ ఉత్తర్వులమేరకు ఆర్‌జిఎస్‌ఏ శిక్షణ కార్యక్రమానికి శ్రీకాళహస్తికి వెళ్ళారు. ఆయనకు వచ్చేనెల 26 వరకు శిక్షణ ఉంటుందని, వారి స్థానంలో ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి. యోగానందకు పూర్తి బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు.

సుపరిపాలన అందించడమే ధ్యేయం

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని పాండురంగ స్వామి గుడి వీధిలో సోమవారం మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యక్రమాలు వివరించి, ఏడాదిలో ఏం చేశారో, భవిష్యత్తులో ఏం చేస్తారో అనే అంశాలను ప్రజలకు వివరించారు. ప్రజాప్రతినిధులు కరపత్రాలు పంచుతూ ఇంటింటికీ తిరిగారు. సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ ఎంపీటీసీ ఆది, గోపాల్ నాయుడు, బొట్టు నాగశేఖర్, తాంత్ర విక్రమ్ రవికుమార్ రెడ్డి మధురాజు, ఆదినారాయణ, బద్దెల రాముడు, గోపి, సుభాన్ మహబూబ్ బాషా, ఆదిశేషు పాల్గొన్నారు.

బాలికల వసతి గృహం సందర్శన

విశాలాంధ్ర-నార్పల : మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల వసతి గృహాన్ని వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ సందర్శించారు. సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్య ఉందని, ట్రంకు పెట్లు, దుప్పట్లు, ప్లేట్స్, గ్లాసులు ఇవ్వలేదని విద్యార్థులు తెలిపారు. కలెక్టర్, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కార దిశగా ఉద్యమం చేస్తామని తెలిపారు. బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు దేవేంద్ర మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. సమస్యలు ఉంటే తెలపాలన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి హరి, మహేష్ నాయక్, నియోజకవర్గ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, బీసీ విభాగం నియోజకవర్గ అధ్యక్షులు చిన్నికృష్ణ పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ ప్రవేశాలకు షెడ్యూల్ విడుదల

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ ప్రభుత్వ పాలిటెక్నిక్, కళాశాలలో తుది దశ కౌన్సిలింగ్ ముగిసిన తర్వాత మిగిలిన డిప్లమో ఇన్ ఎలక్ట్రికల్, సివిల్ ఇంజనీరింగ్ కోర్సులలో తక్షణ ప్రవేశాలు కల్పించడానికి షెడ్యూల్ విడుదల చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.అష్రఫ్ అలీ , హెడ్ ఆఫ్ సెక్షన్ సులోచన తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాలిటెక్నిక్‌లో అందుబాటులో ఉన్న సీట్ల వివరాలను శాఖలు, క్యాటగిరీల వారీగా నోటీస్ బోర్డులో ప్రదర్శిస్తారన్నారు. ఒరిజినల్ సర్టిఫికెట్లు, నిర్దేశించిన రుసుముతో వ్యక్తిగతంగా విద్యార్థులు కళాశాలకు హాజరు కావాలని స్పష్టం చేశారు. అభ్యర్థులు పూర్తి ఫీజు రూ.4700లతో పాటు కౌన్సిలింగ్ ఫీజు 1100 రూపాయలు, ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు రూ.350 వెంటనే చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ స్పాట్ అడ్మిషన్ ద్వారా ప్రవేశం పొందిన అభ్యర్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ వర్తించబోదని ప్రిన్సిపాల్ అష్రఫ్ అలీ తెలిపారు. కియా, జాన్ డీర్, హ్యుందాయ్ స్టీల్, సుజ్లాన్ ప్రముఖ సంస్థలు వివరాల కోసం 98666 31405లో సంప్రదించాలన్నారు.

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

విశాలాంధ్ర-రాప్తాడు: మొక్కలతో పర్యావరణ పరిరక్షణ సాధ్యమని ఎంపీడీఓ బి.విజయలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం మొక్కలు నాటి నీరు పోశారు. విద్యార్థులకు విద్యార్థి దశ నుంచి సహజ వనరులు పర్యావరణం పై అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. మొక్కలు వృక్షాలుగా ఎదిగినప్పుడు సమాజానికి ఆక్సిజన్ అందించి దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎండిఓ ఆనందప్రసాద్ ఎంఈఓలు, సర్పంచ్ సాకే తిరుపాలు, హెచ్ఎం ఆంజనేయులు పాల్గొన్నారు.

ఆలయంలో అల్పాహారం పంపిణీ

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని పెన్నా నది ఒడ్డున వెలసిన దక్షిణ కాశీగా పిలవబడే బుగ్గ రామలింగేశ్వర స్వామి, రాజరాజేశ్వరి దేవి ఆలయ ప్రాంగణంలో పోలీస్ స్టేషన్ సర్కిల్లో హిమగిరి రెస్టారెంట్ ఎదురుగా ఉన్న దినేష్ రెడ్డి స్వీట్ స్టాల్ యజమాని ఆధ్వర్యంలో సోమవారం భక్తులకు అల్పాహారం పంపిణీ చేస్తున్నారు. స్వీట్ స్టాల్ యజమాని మాట్లాడుతూ దాదాపు ఆరు నెలల నుండి ప్రతి సోమవారం భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేస్తున్నాము. ఎవరైనా దాతలు తమ కార్యక్రమానికి ఆర్థికంగా సహాయ సహకారాలు అందించదలచిన వారు ముందుకు రావచ్చన్నారు. అల్పాహార పంపిణీ కుటుంబీకులు, ఫ్రెండ్స్ పాల్గొన్నారు.

అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

విశాలాంధ్ర-యాడికి: స్థానిక గుత్తి రోడ్డులో ఉన్న చౌడేశ్వరి దేవి కళ్యాణ మండపంలో సోమవారం మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, టిడిపి మండల కన్వీనర్ గోర్తి రుద్రమ నాయుడు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు గోర్తి రుద్రమ నాయదు, సోషల్ మీడియా కన్వీనర్ పరిమి సోమశేఖర్ నాయుడు, పరిమి చరణ్ కుమార్, సింగిల్ విండో సొసైటీ అధ్యక్షులు చలమారెడ్డి, నాగమునిరెడ్డి, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు తాంత్ర విక్రమ్, టీసీ సెల్ మండల ప్రెసిడెంట్ తిరంపురం నీలకంఠ, టౌన్ ప్రెసిడెంట్ ఆదినారాయణ మాజీ ఎంపిటిసి ఆది, బొట్టు నాగ శేఖర్, క్లస్టర్ ఇంచార్జ్‌లు రవికుమార్ రెడ్డి, పరిమి శ్రీహరి, చంద్ర శేఖర్ రెడ్డి, తెలుగు యువత నాయకుడు కోడూరు నిలకంఠారెడ్డి పాల్గొన్నారు.

ధర్మస్థల హత్యోదంత ఘటనల దర్యాప్తును వేగవంతం చేయాలి

నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి
ఏపీ మహిళా సమాఖ్య డిమాండ్

విశాలాంధ్ర-అనంతపురం క్రైం: కర్ణాటక రాష్ట్రం మంజునాథ దేవాలయం ధర్మస్థలంలో వందలాది మంది యువతులు, మహిళలపై దారుణమైన అత్యాచారం, హత్యోదంతం ఘటనలు భయానకంతో పాటు తీవ్రమైన ఆవేదన, ఆందోళన కల్గిస్తున్నాయని, ఈ హత్యోదంత ఘటనలపై సమగ్ర దర్యాప్తు జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని ఆంధ్ర పదేశ్ మహిళా సమాఖ్య నాయకులు డిమాండ్ చేశారు. ఆశ్రమాల పేరుతో, ఆలయాల పేరుతో, ఆధ్యాత్మిక చింతన పేరుతో, భక్తి పేరుతో సమాజంలో పెద్ద మనుషులుగా మతగురువులుగా, చెలామణి అవుతూ మహిళల మాన ప్రాణాలను మంటగలుపు తున్నారని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్రశాఖ పిలుపుమేరకు సోమవారం అనంతపురంలోని తాడిపత్రి బస్టాండ్ గాంధీ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పార్వతీ ప్రసాద్, పద్మావతి మాట్లాడుతూ అధికార బలం అండబలం, డబ్బు పలుకుబడితో చేసిన నేరాలు బయట పడకుండా నిర్దోషులుగా చెలామణి అవుతున్నారనడానికి ప్రత్యక్ష సాక్ష్యం ధర్మస్థల ఉదంతాలే అన్నారు..1998 నుండి 2014 వరకు దాదాపు 500 పైగా అమ్మాయిలు శవాలు పూడ్చిపెట్టారంటే ఆ రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు అధికారులు చూపిన నిర్లక్ష్యం కనిపిస్తుందని, ధర్మస్థల యాజమాన్యం నేరాల సాక్ష్యాధారాలను కూడా లేకుండా చేసిందని, బిజేపీ నాయకులే మంజునాథ్ దేవాలయం ట్రస్టీలుగా ఉన్నారని వారి కనుసన్నల్లోనే ఈ అరాచకా లన్నీ జరిగాయని తెలుస్తున్నది అన్నారు.ప్రభుత్వంను కూడా తమ కనుసన్నలలో ఉండేలా చేసుకున్నారనే అభిప్రాయం కలుగుతోందన్నారు.. మాజీ పారిశుధ్య కార్మికుడు తను చేసిన పాపాలను చెప్పుకోవాలనే భావంతో తనతో బలవంతంగా ఖననం చేయించిన మృతదేహాలను బయటకు తీయమని కోరాడని. అతనికి రక్షణ కల్పించాలని కోరారు.. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం నిందితులు ఎంత శక్తివంతులైనా శిక్షించాలన్నారు. ట్రస్టుల పేరుతో ఆశ్రమాల పేరుతో నడుస్తున్న సంస్థల కార్యకలాపాలపై పోలీస్ అధికారులు నిఘా ఉంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నగర అధ్యక్ష కార్య దర్శులు యశోదమ్మ, జానకి, గౌరవ అధ్యక్షులు కమ్మక్క, సింగనమల నియోజక వర్గం కార్యదర్శి లక్ష్మీదేవి, ఆజ్ బి అరుణ, గీతాంజలి, శ్యామల, లలిత, రాములమ్మ, శింగమ్మ, రమాదేవి, వెంకటలక్ష్మి, పుల్లమ్మ, స్వాతి, రంగనాయకమ్మ తదితరులు పాల్గొన్నారు.

పీఏబిఆర్ కుడికాలుకు నీటిని విడుదల చేయాలి

- సిపిఐ రైతు సంఘం మండల కార్యదర్శి టి.రమణ

విశాలాంధ్ర-కూడేరు : మండల పరిధిలోని పీఏబీఆర్‌కు 10 టిఎంసిల నీటిని విడుదల చేసి వాటి ద్వారా రెండు జిల్లాల్లోని చెరువులకు నీటిని విడుదల చేయాలని సిపిఐ రైతు సంఘం మండల కార్యదర్శి టి.రమణ డిమాండ్ చేశారు. సోమవారం కూడేరులోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాభావం వల్ల వేసిన పంటలు పూర్తిగా ఎండిపోయాయన్నారు. చెరువులకు నీటిని విడుదల చేస్తే వాటి ద్వారా బోర్లు చుట్టుపక్కల ఉన్న బావులు రీఛార్జ్ అయ్యి రైతులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తక్షణం పీఏబిఆర్ ద్వారా నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని వెంటనే చేపట్టాలన్నారు వాటి ద్వారా రైతులకు ఎరువులకు క్రిమిసంహారక మందులకు కొనగోలుకు ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. వెంటనే అన్నదాత సుఖీభవ డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అనంత వెంకట్ రెడ్డి కాలనీ సిపిఐ శాఖ కార్యదర్శి ధనరాజ్. సంజీవపురం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకంలో భారీ అవినీతి ..

అధికారులకు వాటాలు
నామమాత్రంగా సోషల్ ఆడిట్
మాజీ మంత్రి సాకే శైలజనాథ్

విశాలాంధ్ర-శింగనమల : శింగనమల నియోజకవర్గంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో అవినీతి, అక్రమాలు చోటు చేసుకున్నాయని, నియంత్రించాల్సిన అధికారులే జేబులు నింపుకొని మిన్నకుండిపోతున్నారని, ఉపాధి హామీ పథకంలో జరిగే అవినీతిని నియంత్రించాలని సోమవారం ఇన్చార్జి కలెక్టరుకు మాజీ మంత్రి సాకే శైలజనాథ్ మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు, అధికార పార్టీ నాయకులు పందికొక్కుల్లాగా ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారని, జాబ్‌కార్డు హోల్డర్లు వాపోతున్నారన్నారు. అన్ని ప్రాంతాలలో అధికార పార్టీ నాయకులు ఉపాధి హామీ పథకం వారి దోపిడీకి అవినీతికి వనరులుగా మారాయని ఆరోపించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు సిబ్బంది పనికి హాజరు కాని వారితో వారం రోజుల కూలీలో సగం సొమ్మును పనికి హాజరైన వారితో వారానికి 200 నుంచి 300 రూపాయల చొప్పున వసూలు చేస్తున్నారు. ఆ సొమ్ములో అధికార పార్టీ నాయకులకు, అధికారులకు వాటాలు పంచుతున్నట్లు బాహాటంగానే చెపుతున్నారు. ఇలా వాటాలు కుదరని చోట రోడ్డుపైకి వచ్చి బాహాబాహీగా తన్నుకున్న సందర్భాలు అనేకం ఉన్నాయని పేర్కొన్నారు. నార్పల మండలంలో ఉపాధి హామీలో అవినీతికి పాల్పడి నిరూపిం చబడిన వారిని సస్పెండ్ చేసినట్లు ప్రకటించినా విధుల్లో కొనసాగుతున్న వైనాన్ని చూస్తున్నామని, ఒకే ఫోటోతో మస్టర్లలో అందరూ వచ్చినట్లు హాజరు పట్టికను చూపిస్తు ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారన్నారు. పుట్లూరు మండలంలో చనిపోయిన వ్యక్తుల పేరు మీద కూడా బిల్లులు పెట్టి సొమ్ము చేసుకున్నారన్నారు. శింగనమల మండలంలో ఒక్కో మస్టర్ నుండి రూ.2 వేలు వసూలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ విభాగమ ధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి, వైసీపీ రాష్ట్ర అనుబంధ విభాగాల కార్యదర్శులు, జిల్లా అనుబంధ విభాగాల కార్యదర్శులు, నియోజక వర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

పీజీఆర్‌ఎస్ అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి

విశాలాంధ్ర-అనంతపురం: అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ 500 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలను వేగవంతంగా, నాణ్యతగా పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలకు పరిష్కారం చూపించాలన్నారు. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, ఆర్డీఓ కేశవ నాయుడు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, రామ్మోహన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకునేలా కృషి చేసిన కళ్యాణదుర్గం మండలం దురదకుంటలో 10 మంది ఉపాధ్యాయులను సోమవారం గ్రామస్తులు సన్మానించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పది మందికి పైగా ఉపాధ్యాయులు బదిలీ కావడం బాధాకరంగా ఉందని , అయినా ప్రభుత్వ పాలసీల్లో భాగంగా తప్పని పరిస్థితి ఎదురవుతుందని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు జయప్ప, చిన్నమల్ల చౌదరి, దొనతిమ్మ, ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, ఆనంద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలు చేయించుకోవాలి

ఆత్మ పీడీ పద్మలత

విశాలాంధ్ర-రాప్తాడు: రైతులు ఏటా ఖరీఫ్ సీజన్ ముగిసిన వెంటనే భూసార పరీక్షలు చేయించుకోవాలని వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మా) పీడీ పద్మలత సూచించారు. హంపాపురం రైతు సేవా కేంద్రంలో సోమవారం జిల్లా వనరుల కేంద్రం, ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.. రైతులకు భూసార పరీక్షల యొక్క ప్రాముఖ్యతను వివరించారు. భూసార పరీక్షల ఫలితాలను ఆధారంగా ఎరువుల వాడకం వలన రైతులకు ఎరువుల పై వచ్చే అధిక పెట్టుబడి తగ్గించుకోవచ్చన్నారు. భూమికి రసాయన ఎరువుల వినియోగం తగ్గుతుందన్నారు. జీవన ఎరువులు అయిన ట్రైకోడెర్మవిరిడి, సుడోమోనస్ వంటి ఎరువులు విరివిగా వాడాలన్నారు. వేరుశనగ పంటలలో జొన్న , మొక్కజొన్న పంటలను కంచె పంటలుగా వేయడం వలన పంటలకు ఆశించే చీడ పీడల ఉధృతి తగ్గుతుందని, దీని వలన పురుగు మందుల వాడకం తగ్గించవచ్చన్నారు. ఖరీఫ్ కు సంబంధించి వివిధ పంటల బీమా గురించి తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కృష్ణ చైతన్య, ఏఈఓలు రంజిత, సుజిత, విహెచ్ఏ పావణి, ఎంపీఈఓ రాధ, డీఆర్సీ జిల్లా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతో సుపరిపాలన

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: కూటమి ప్రభు త్వంతోనే సుప రిపాలన సాధ్యమని టీడీపీ మండల సీనియర్ నాయకులు పయ్యావుల అనిల్ తెలిపారు. సోమవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని బొమ్మనహళ్ గ్రామంలో నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని ప్రజలకు తెలిపారు. ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి లాలూ స్వామి, టీడీపీ నాయకులు రమేష్, లోకేష్, వన్నూరు స్వామి, తదితరులుపాల్గొన్నారు.

హుండీ పక్కదారిపై సీసీ ఫుటేజ్ పరిశీలన

విశాలాంధ్ర-నార్పల: మండల పరిధిలోని గుగుడు గ్రామంలో పసుపు రంగు హుండీ పక్కదారి పట్టిందంటూ ప్రచారైన విషయంపై మిస్సింగ్ కాలేదని ఆలయ కార్యనిర్వహణాధికారి సాకేతపురం శోభ పాత్రికేయ సమావేశంలో తెలపడం జరిగింది. తదుపరి మరునటి రోజు ఆర్డీఓ కేశవ నాయుడు, డి.ఎస్.పి వెంకటేశులు సిసి ఫుటేజ్‌లను పరిశీలించి హుండీ గల్లంత కాలేదని వివరణ ఇవ్వడంతో, ఆలయ ఈవో నాలుగు హుండీలని ఆర్డీఓ 5 హుండీలని పాత్రికేయులకు తెలపడంతో సమస్య మళ్లీ మొదటికి వచ్చింది. ఇప్పుడు అందరి సమక్షంలో సిసి ఫుటేజ్‌ను పరిశీలించి నిర్ధారణ కాలేదన్నారు. పూర్తి నివేదిక రెండో రోజులలో విడుదల చేస్తామన్నారు.

మంత్రి పర్యటనను విజయవంతం చేద్దాం

ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం కళ్యాణదుర్గం మండలం చాపిరిలో గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పర్యటనను విజయవంతం చేయడానికి అధికారులు, పార్టీ నాయకులు సమిష్టిగా పనిచేయాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కోరారు. సోమవారం తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మండల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఇంటి పట్టా మంజూరు చేయాలని, కనీసం ప్రతి మండలం నుంచి 2000 మంది లబ్ధిదారులకు అందించాలని లక్ష్యం పెట్టుకుని అందించాలని అధికారులకు సూచించారు.. గ్రామాల్లో ఒక్కో కుటుంబానికి 3 సెంట్ల చొప్పున, పట్టణంలో 2 సెంట్ల చొప్పున స్థలం ఇచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని, గత వైసీపీ ప్రభుత్వంలో ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను ఇష్టానుసారంగా ఆక్రమించుకుని ఒక్కో పట్టా ఇద్దరికీ, ముగ్గిరికి విక్రయించారని వాటిని పరిశీలించి అసలైన లబ్ధిదారులకు అందించేలా చూడాలన్నారు.. గృహ నిర్మాణాలకు సంబంధించి గత ప్రభుత్వంలో లబ్ధిదారుల పేర్లు మార్చి ప్రస్తుతం వారికి ఇంటి లబ్ధి లేకుండా చేశారని మంత్రి దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం జరిగేలా చూడాలని అన్నారు.. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మల్లికార్జున పాల్గొన్నారు.

విప్లవ వీరుడు తరిమెల నాగిరెడ్డి సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర- శింగనమల: మండల కేంద్రంలో రామాలయం దగ్గర సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి 49వ వర్ధంతిని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ర్యాలీ అనంతరం బహిరంగ సభను నిర్వహించారు. ఈ సభకు నాగరాజా అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ ఎంఎల్‌పి డెమోక్రసీ పార్టీ కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్ రెడ్డి అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు సహాయ కార్యదర్శి కృష్ణ, రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు తరిమెల రామాంజనేయులు, కోశాధికారి రాయుడు గార్లదిన్నె మండలం ఏఐకేఎంఎస్ మండల కార్యదర్శి రాజశేఖర్ హాజరై కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి కి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యదర్శినుల ప్రభాకర్ మాట్లాడుతూ, భూమి కోసం భుక్తి కోసం పీడత ప్రజల విముక్తి కోసం పోరాటం చేసి గార్లదిన్నె మండలంలో దాదాపు మూడు వేల ఎకరాల భూమి పంచడం జరిగిందని, భూస్వామి కుటుంబంలో పుట్టినప్పటికీ సామాన్య మధ్యతరగతి పక్షాన నిలబడి కడవరకు ప్రజల పక్షాన నిలబడిన మహోన్నతుడన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఖాదర్ బాషా, పెద్దన్న, మండలం మండల కమిటీ సభ్యులు లక్ష్మిరంగయ్య, శంకర్, శ్రీరాములు, పట్టణ పేదల సంఘం జిల్లా అధ్యక్షులు వీరనారప్ప, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు మల్లయ్య,మండల కమిటీ సభ్యులు లింగమ్మ,హనుమక్క, చిన్నమ్మ, దప్పు లింగన్న, అరుణోదయ సంస్కృతి సమైక్య జిల్లా అధ్యక్షుడు నాగభూషణం, జిల్లా కమిటీ సభ్యుడు రామాంజనేయులు, జక్కన్న, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి వీరేంద్ర,జిల్లా కమిటీ సభ్యుడు ఉదయ్, టౌన్ కమిటీ కటారి రాజు, ఎస్ఎం భాష, సుధాకర్, మహిళా సంఘం కుల్లయమ్మ, శోభక్క,గంగమ్మ, లక్ష్మి,హారిక,అంజి, రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు శర్మ స్వలి, రంగనాయకులు, వెంకటేశు, తిరుపాలు, పెద్దన్న, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

పి4ను ఉపాధ్యాయులపై రుద్దడం అన్యాయం

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పి4 మంచిదే అయితే పాఠాలు చెప్పే ఉపాయులను పి4లో బాగస్వాములు చేయడం ఎంత వరకు సమంజసమని జిల్లా ఎస్టియు అధ్యక్షులు ఎన్. రమణారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోమవారం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితి చేస్తామని ఇచ్చిన వాగ్దానంపై నిలబడాలని ఆయన కోరారు. ప్రభుత్వం బోధనేతర కార్యక్రమాలు వప్పజెప్పితే ఉద్యమిస్తామన్నారు. బడులలో చదువుతున్న బడుగు, బలహీన వర్గాల పిల్లలకు బోధన కుంటుపడే విధంగా ప్రభుత్వ నిర్ణయాలు చేయడం మంచిది కాదనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని తెలిపారు. అలాగే విద్యేతర కార్యక్రమాలైన ఆన్ లైన్ పనులు చాలా ఇబ్బంది కలిగిస్తున్నాయని వాటి కోసం ప్రతి ఉన్నత పాఠశాలలో బోధనేతర సిబ్బందిని తప్పక ఏర్పాటు చేయాలని రమణారెడ్డి కోరారు. విద్యాశక్తి ప్రోగ్రాం ఉపాధ్యాయులపై భారం పడుతుందని ప్రభుత్వం బడి పని వేళల తర్వాత నిర్వహించాలని చెప్పడం సరికాదని, ఈ కార్యక్రమాన్ని తక్షణమే విరమింపజేయాలని కోరారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 29, జూలై 2025

కొండకే ఎసరుపెట్టిన తెలుగుతమ్ముడు..!

- జేసీబీ ట్రాక్టర్లతో భూమి చదును..
- అడ్డుకున్న రెవిన్యూ అధికారులు..

విశాలాంధ్ర-లేపాక్షి : అదును ఉన్నప్పుడే పంట పెట్టాలని.. అధికారం ఉన్నప్పుడే సొంతం చేసుకోవాలని ఆలోచన చేసిన ఓ తెలుగు తమ్ముడు ఏకంగా కొండ భూమికి ఎసరుపెట్టిన సంఘటన కర్ణాటక ఆంధ్ర సరిహద్దులోని హంద్రీనీవా కాలువక ఎగువన చోటుచేసుకుంది. లేపాక్షి పరిధిలోని కంచి సముద్రం పొలం సర్వేనెంబర్ 184లో కొండ కింద ఉన్న భూమిని ఆ గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకుడు జేసీబీలు ట్రాక్టర్లతో సుమారు 4 ఎకరాలకు పైగా భూమిని రెండు మూడు రోజుల నుండి చదును చేస్తుండడంతో అదే గ్రామానికి చెందిన స్థానికులు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.వెంటనే స్పందించిన తహసీల్దార్ అధికారులను భూమిని పరిశీలించాలని ఆదేశించడంతో వీఆర్వో సర్వేయర్ ఆ భూమిని పరిశీలించారు. ట్రాక్టర్లు జెసిబిలతో చేస్తున్న పనులు అడ్డుకొని వెంటనే పనులు ఆపేయాలని తెలిపారు. అధికార పార్టీ ప్రభుత్వంలో ఉన్న మమ్మల్ని అడిగేది ఎవరు మా పనులు మేము చేసుకుంటే తప్పేముందని సదరు నాయకుడు ఆగ్రహించినట్టు తెలుస్తోంది. తహసీల్దార్ సౌజన్య లక్ష్మిని వివరణ కోరగా యంత్రాలతో భూమి చదును చేస్తున్న మాట వాస్తవమేనని రెండు, మూడ్రోజులుగా పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఉదయమే తమ దృష్టికి వచ్చిందని వెంటనే మా సిబ్బంది ద్వారా పనులు నిలిపేసామన్నారు. రికార్డుల మేరకు ఆ సర్వే నంబర్‌లోని భూమి కొండ భూమిగా ఉందన్నారు. సదరు వ్యక్తికి ఎట్టి పరిస్థితుల్లో పనులు చేయకూడదని తెలిపినట్టు పేర్కొన్నారు.

బలవంతంగా పి-4లో ఉపాధ్యాయులను

భాగస్వామ్యం చేయకండి

విశాలాంధ్ర-నంబులపూలకుంట: పేదలను వృద్ధిలోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రారంభించిన 'పీ-4' పథకం నుండి ఉపాధ్యాయులను మినహాయించాలని ఎన్‌టియు జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గుర్తించిన పేద కుటుంబాలను బంగారు కుటుంబాలని పేరు పెడుతూ ఆ కుటుంబాలను సంపన్న వర్గాల వారు దత్తత తీసుకుని వారికి ఆర్థిక తోడ్పాటు అందిస్తూ, పిల్లల చదువులు, వాటికయ్యే ఖర్చులు, కుటుంబ పోషణ అందిస్తూ మార్గదర్శకులుగా ఉండాలని ఇందులో ఉపాధ్యాయులు కూడా భాగస్వామిగా నమోదు చేసుకోవాలనడం అన్యాయం అన్నారు. ప్రతి ప్రధానోపాధ్యాయుడు ఐదు కుటుంబాలు, ప్రతి ఉపాధ్యాయుడు రెండు కుటుంబాలను దత్తత తీసుకొని మార్గదర్శకులుగా నమోదు చేసుకోవాలని బలవంతం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ పథకం ఉద్యోగులకు ఐచ్చికం చేయాలి తప్ప బలవంతంగా రుద్ద కూడదని పేర్కొన్నారు. సంపన్న కుటుంబాల వారు పేదలను దత్తత తీసుకోవడం చూశాం కానీ జీతం మీద ఆధారపడి జీవించే చిరు ఉద్యోగులకు అంత స్థాయి ఎక్కడిదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తక్షణం ఈ పథకం నుండి ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని లేని పక్షంలో ఈ పథకాన్ని బహిష్కరించి ఉద్యమబాట పట్టాల్సివస్తుందని తెలిపారు. ఇప్పటికే బోధనేతర పనులతో సతమతమవుతున్న ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలని, గత నాలుగు సంవత్సరాలుగా జీతంలో పెరుగుదల లేక, నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్న వేళ ఒకవైపు పిల్లల చదువులు మరోవైపు కుటుంబ భారం తో సతమతమవుతున్న ఉపాధ్యాయులకు తక్షణం పిఆర్సి కమిటీని నియమించి, 30% మధ్యంతర భృతి, పెండింగ్ డీఏలు ప్రకటించి ఆర్థిక భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.

అధిక వడ్డీలు వసూలు చేసే వారిపై కఠిన చర్యలు

ధర్మవరం సంఘటనపై ఎస్పీ సీరియస్..

విశాలాంధ్ర-ధర్మవరం/పుట్టపర్తి : సామాన్య ప్రజల బలహీనతలను ఆసరాగా చేసుకొని అనధికారకంగా అధిక వడ్డీలు వసూలు చేసే వారిపై పోలీస్‌శాఖ పరంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ వి.రత్న ఐపీఎస్ హెచ్చరిం చారు. సోమవారం ఆమె మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలో ఆదివారం వడ్డీ వ్యాపారులు భారతి, రమణ అనే వ్యక్తి ఇంట్లోకి చొరబడి వారి కుటుంబంపై దాడి చేసిన సంఘటనను సీరియస్‌గా తీసుకున్నామన్నారు. దాడికి పాల్పడిన నిందితులపై వెంటనే ధర్మవరం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అంతేగాక వారిపై రౌడీసీట్లు ఓపెన్ చేస్తామని.. పరారీలో ఉన్న నిందితుల కోసం డీఎస్పీ హేమంత్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీస్ బృందాలు ఏర్పాటుచేసి గాలింపు చర్యలు చేపట్టామని త్వరలోనే వారిని అరెస్టు చేస్తామని తెలిపారు. ధర్మవరం లో అనధికారకంగా వడ్డీ వ్యాపారాలు నడుపుతూ వడ్డీ వ్యాపారం ముసుగులో ప్రజలను దోపిడీ చేస్తున్నారని అలాంటి వారిపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. అధిక వడ్డీ వ్యాపారస్తుల నుండి ఎవరైనా ఇబ్బందులు పడుతున్న బాధితులు ఉంటే ముందుకు రావాలని తెలియజేశారు.

31వ తేదీ జరిగే సీపీఐ మహాసభను జయప్రదం చేయండి

సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి మధు

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ఈనెల 31 ఆగస్టు ఒకటో తేదీల్లో ధర్మవరం పట్టణంలో జరగనున్న సిపిఐ పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ ధర్మవరం నియోజకవర్గం కార్యదర్శి ముసుగు మధు పిలుపునిచ్చారు, సోమవారం మండల కేంద్రమైన ముదిగుబ్బలో జరిగిన సిపిఐ పార్టీ మండల మహాసభ కార్యక్రమంలో మధు ముఖ్యఅతిథిగా పాల్గొని సిపిఐ మండల సీనియర్ నాయకుడు వెంకటేశ్వర నాయక్‌తో జెండా ఆవిష్కరణ గావించారు, అనంతరం ఆ పార్టీ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన సిపిఐ మండల మహాసభ కార్యక్రమంలో మధు పాల్గొని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ ఆదేశాల మేరకు ఆ పార్టీ మండల నూతన కమిటీని ఏర్పాటు చేశారు, మండల కార్యదర్శిగా చల్ల శ్రీనివాసులు రెండోసారి ఎంపిక కాగా సహాయ కార్యదర్శులుగా తిప్పయ్య, ఈశ్వర్ నాయకులను ఎంపిక చేశారు, మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన పలువురిని ఆ పార్టీ గ్రామ కార్యదర్శులుగా కమిటీలో ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మధు, మాట్లాడుతూ సిపిఐ పార్టీ మిగతా పార్టీల కంటే భిన్నంగా నిరంతరము ప్రజా పోరాటాల్లో ముందంజలో ఉందన్నారు, ధర్మవరంలో జరిగే మహాసభలకు పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా హాజరై పార్టీ ప్రజా ఉద్యమాల్లో మరింత చురుగ్గా దూసుకుపోయే విధంగా, ప్రతి కార్యకర్త కృషి చేయాలని చల్లా శ్రీనివాసులు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రైతు సంఘం నాయకులు దాబా రామకృష్ణ, అమర్నాథ్ చౌదరి, సీనియర్ నాయకులు కృష్ణయ్యతో పాటు స్థానిక నాయకులు ఆ దెబ్బ, తుమ్మల చిన్నప్ప, ప్రసాద్ నాయక్, ఎల్ వెంకటరాముడు, రమేష్ నాయుడు, వెంకటేష్ నాయక్, సరస్వతిభాయ్, కొండయ్య వెంకట నారాయణ, సోంపల్లి భాస్కర్ పాల్గొన్నారు,

ఓపెన్ టెన్త్, ఇంటర్ కోర్సులను సద్వినియోగం చేసుకోండి

బిసి సంక్షేమ శాఖా మంత్రి సవిత

విశాలాంధ్ర-పెనుకొండ : ఓపెన్ టెన్త్, ఇంటర్ కోర్సులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ అన్నారు. సోమవారం పెనుకొండ టీడీపీ కార్యాలయంలో ఆమెను ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఓపెన్ టెన్త్ అండ్ ఇంటర్ కోర్సుల, స్టేట్, జిల్లా కోఆర్డినేటర్లు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువు మానేసిన వారు మళ్ళీ బంగారు భవితను నిర్మించుకునేందుకు దూర విద్యా విధానం ద్వారా అందిస్తున్న కోర్సులను వివరించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్. పదో తరగతికి 14 సంవత్సరాలు నిండి చదవ గలిగిన రాయ గలిగిన పరిజ్ఞానం కలవారు అందరూ అర్హులే అన్నారు. ఇంటర్మీడియట్‌కు 15 సంవత్సరాలు నిండి పదవ తరగతి పూర్తి అయిన వారందరూ ఇంటర్మీడియట్ కోర్సు చదువుకునే అవకాశం.పదవ తరగతి ఫెయిల్ అయిన వారికి బడి మధ్యలో మానివేసి 14 సంవత్సరాలు నిండినవారికి పదవ తరగతి చదువుకునే సువర్ణ అవకాశం ఉందన్నారు. మహిళలకు, పలు వృత్తి, వ్యాపార రంగాలలో ఉన్నవారికి, ఉద్యోగులకు, ప్రజా ప్రతినిధులకు, వివిధ సంఘ సభ్యులకు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి ఒక సదవకాశం సెలవు దినాల్లో మాత్రమే తరగతులు నిర్వహించబడతాయని వెల్లడించారు. ఇష్టమైన ఏవైనా 5 సబ్జెక్టులతో కోర్సు పూర్తి చేయవచ్చు అన్నారు. ఉచిత పాఠ్య పుస్తకాలు లేక సులభమైన స్వీయ అభ్యసన సామాగ్రి అభ్యాసకుల ఇంటికే వస్తాయన్నారు. జ్ఞానధార యూట్యూబ్ ఛానల్, వెబ్‌సైట్ ద్వారా ఇ-కంటెంట్. బదలాయించుకొనే అవకాశం. పాఠశాలలో పదవ తరగతి / కళాశాలలో ఇంటర్మీడియట్ కోర్సులో ఫెయిల్ అయినప్పటికి మీరు పాసైన రెండు సబ్జెక్టుల మార్కులు మహిళలు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు, దివ్యాంగులు, ట్రాన్సుజెండర్లు మాజీ సైనిక ఉద్యోగులకు అడ్మిషన్ ఫీజు రాయితీ ఉంటుందన్నారు.

సమిష్టి సహకారంతో పట్టణాభివృద్ధి కృషి చేద్దాం

ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

విశాలాంధ్ర-కదిరి : సమిష్టి సహకారంతో పట్టణాభివృద్ధికి కృషి చేద్దామని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం ఆయన పట్టణంలో రూ.38 లక్షలతో హైమాస్ట్ లైట్లకి శ్రీకారానికి భూమి పూజ చేశారు. అంతే కాకుండా పట్టణంలో అధునాతన సిసి కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కుటాగుళ పులివెందుల బైపాస్ రోడ్డు కోసం భూసేకరణ ప్రక్రియ ఆలస్యం అయినప్పటికీ త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభిస్తామని తెలిపారు. ఖాద్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల సమయంలో తిరువీధులలో విద్యుత్ అంతరాయం కలగకుండా అండర్ కేబుల్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పట్టణానికి నలువైపులా స్మశాన వాటికలు, రైతు బజార్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, ఆర్డీఓ వీవీఎస్ శర్మ,మున్సిపల్ చైర్‌పర్సన్ దిల్షాదునిషా, మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్ అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజల కోసం పోరాడటమే నేరమా..?

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రజల హక్కుల కోసం పోరాటమే నేరమా..? అని ఎస్సీ జన సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ దాస గాని పల్లి కుల్లాయప్ప ప్రశ్నించారు. సోమవారం పుట్టపర్తి కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లే క్రమంలో ధర్మవరం పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొన్నది. పోలీస్ స్టేషన్లో తెల్లవారుజామున నాలుగు గంటలకు టూ టౌన్ పోలీస్ స్టేషన్ కి తరలించి సాయంత్రం వారిని విడుదల చేశారు. అనంతరం వాడు మీడియాతో మాట్లాడుతూ ప్రజల సమస్యలపై ప్రశ్నించడమేనా నేను చేసిన తప్పు..? అని తెలుపుతూ న్యాయం కోసం పోరాడుతున్న నాయకులను అణిచివేయాలని చూస్తే ప్రజాస్వామ్యాన్ని అవమానించడమేనని తెలిపారు. ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే చర్య అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మా పోరాటాన్ని ఎలాంటి బెదిరింపులు అరెస్టులు అడ్డుకోలేవు అని తెలిపారు. పేదల కోసం, బలహీనవర్గాల కోసం పోరాటం నిత్యం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

మహిళ రిజర్వేషన్ చట్టాన్ని సవరించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: బీసీ మహిళలకు సబ్కోటానిస్తూ మహిళా రిజర్వేషన్ చట్టానికి సవరణ చేసి అమలు జరపాలని మహిళ విభాగ అధ్యక్షురాలు శంకరపు జయ శ్రీ, గౌరవ అధ్యక్షురాలు వాయిదాల సరళ దేవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విజయవాడ ధర్నా చౌక్ లో నిరాహార దీక్షను చేపట్టారు. ఈ దీక్షలో ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్రావు మార్గ నిర్దేశంలో రాష్ట్ర వ్యాప్త మహిళలందరూ జయశ్రీ నాయకత్వంలో నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంకరపు జయ శ్రీ మాట్లాడుతూ 30 ఏళ్లుగా కేంద్రంలో పలు ప్రభుత్వాలు మారిన చట్టసభలలో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదింపబడక పోవడం దారుణమని తెలిపారు. చట్టసభలలో 33 శాతంతో మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్రంలో ప్రధానమంత్రి మోడీ ప్రభుత్వం ఆమోదించడం హర్షనీయమని తెలిపారు. 30 ఏళ్లుగా ఓబీసీ మహిళలకు ఉపకోట కావాలని గల్లీ నుండి ఢిల్లీ వరకు దేశంలోని అన్ని ఓబీసీ సంఘాలు ఉద్యమించినప్పటికీ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కూడా బీసీ మహిళలకు సబ్ కోటా కేటాయించకుండానే చట్టం చేసేసుకుందని తెలిపారు. కానీ దాని అమలు మాత్రం జన గణన పూర్తి దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన తర్వాత జరుగుతుందని కొరివి పెట్టడం సరికాదన్నారు. సామాజిక అనిచివేతకు ఆర్థిక దోపిడీకి గురై అన్ని రంగాలలో అన్ని విధాలుగా వెనుకబడి ఉందని తెలిపారు. 2029 ఎన్నికల నాటికి కులగణనతో పాటు నియోజకవర్గాల పునర్విభజనను పూర్తి చేసి అమలు జరిపాలని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు క్రాంతి కుమార్, బీసీ మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి హాకీ పోటీలకు ధర్మవరం క్రీడాకారుడు

విశాలాంధ్ర-ధర్మవరం: హాకీ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీ నుండి ఆగష్టు 8వ తేదీ వరకు చెన్నైలో జరుగుతున్న 15వ జాతీయస్థాయి సబ్ జూనియర్ హాకీ పోటీలలో పాల్గొనబోయే రాష్ట్ర జట్టుకు ధర్మవరానికి చెందిన ఫజులుద్దీన్ ఎంపికయ్యారని హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్, జిల్లా జనరల్ సెక్రెటరీ బి.సూర్యప్రకాష్ తెలిపారు. సోమవారం మాట్లాడుతూ జాతీయ స్థాయిలో క్రీడా సత్తా చాటాలని కోరారు. క్రీడల వల్ల శారీరక దృఢత్వంతో పాటు చక్కటి ఆరోగ్యం కూడా లభిస్తుందని తెలిపారు. అనంతరం సూర్యప్రకాష్‌తో పాటు జిల్లా అధ్యక్షులు బీ.వీ.శ్రీనివాసులు, గౌరవాధ్యక్షులు బండి వేణుగోపాల్, పల్లెం వేణుగోపాల్, వైస్ ప్రెసిడెంట్ ఉడుముల రామచంద్ర, గౌరీ ప్రసాద్, మహమ్మద్ అస్లాం, ఊకా రాఘవేంద్ర, ట్రెజరర్ అంజన్న, జాయింట్ సెక్రటరీ అరవింద్ గౌడ్,చందు, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ హాకీ కోచ్ హస్సేన్, డైరెక్టర్లు మారుతి, ఇర్షాద్, అమనుద్దీన్, కిరణ్ అభినందనలు తెలియజేసారు.

వడ్డీ వ్యాపారుల అలజడి

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం పట్టణము, గ్రామీణ ప్రాంతాలలో పది రూపాయల వడ్డీ వ్యాపారస్తుల ఆగడాలు నానాటికి అధికమవుతున్నాయి. వారిని నియంత్రించేందుకు పోలీస్ శాఖ ఎంత ప్రయత్నించినా విఫలమవుతున్నది. పలుసార్లు పట్టణంలోని పలు స్టేషన్లలో ఫిర్యాదులు అందడం, వీటిపై పోలీసులు సీరియస్గా తీసుకొని హెచ్చరికలు జారీ చేసినా కూడా వడ్డీ వ్యాపారుల ఆగడాలు ఆగలేదని బాధితులు వాపోతున్నారు. ఇందులో భాగంగానే ఇటీవల రెండు రోజుల కిందట జరిగిన వడ్డీ చెల్లించలేదని చేనేత కుటుంబములపై దాడి చేసిన వైరల్ వీడియోలు సామాజిక మధ్యంలో చోటుచేసుకున్నాయి. పట్టణంలోని పట్టు వ్యాపారి రమణ కుటుంబం పై దాదాపు 6 మంది అర్ధరాత్రి సమయంలో దాడి చేయడం రాజా అనే వడ్డీ వ్యాపార వద్ద ఆరు లక్షలు వారానికి రూ.10 వడ్డీ చొప్పున రమణ అప్పు తీసుకున్నాడు. అధిక వడ్డీ చెల్లించినా కూడా, ఇక నేను చెల్లించలేను అని రమణ రాజాకు చెప్పడంతో, రాజా తన అనుచరులతో మూకుమ్మడి దాడులు చేసి తీవ్రంగా గాయపరిచారు. రాజా అనుచరులు రమణ ఇంట్లోకి ప్రవేశించి భార్య భారతిపై, అడ్డుకోవడానికి వెళ్లిన బాలునిపై కూడా విచక్షణారహితంగా దాడి చేశారు. తదుపరి బాధితులు టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా టూ టౌన్ సీఐ కొంతమందిని అరెస్టు చేసినట్టు తెలిపారు.

బాధితునికి అండగా ఉంటాం :

అప్పు తీర్చలేదని రమణ ఇంటిపై రాజా అనుచరులు విచక్షణారహితంగా దాడి చేయడం తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇటువంటి వారిపై ప్రభుత్వము కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంగోపాల్ తెలిపారు. బాధిత కుటుంబమును పరామర్శించారు. అనంతరం మీకు న్యాయం జరిగేంతవరకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇటువంటి సంఘటనలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నాయని, ప్రభుత్వం చూసి చూడనట్టు వ్యవహరించడం సరైన పద్ధతి కాదని తెలిపారు. ప్రభుత్వమే రుణాలు ఇచ్చి ఆదుకునే విధంగా చేస్తే, వడ్డీ వ్యాపారస్తులను నియంత్రించే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జంగాలపల్లి పెద్దన్న, జేవి రమణ, ఆదినారాయణ, నాగార్జున, అయూబ్ ఖాన్, హరి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు మంచి పద్ధతి కాదు

విశాలాంధ్ర, తాడిమర్రి : పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తనయుడు ఎంపీ మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేయడం సరికాదని మాజీ డిసిఎం ఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం మిథున్ రెడ్డి తండ్రి అయిన రామచంద్ర రెడ్డిని తిరుపతిలోని ఆయన నివాసంలో కలుసుకొని పలు అంశాలపై చర్చించారు. ఎంపీని అరెస్టు చేయడం సరైనది కాదని ఇలాంటి చర్యలకు పాల్పడకూడదని రాష్ట్ర ప్రభుత్వానికి హితవు పలికారు. ఆయన వెంట కాంట్రాక్టర్ అశ్వత్ ఉన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రాన్ని లూటీ చేశారు

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలో మండలపల్లి ప్రాథమిక సహకార వ్యవసాయ సంఘం అధ్యక్షుడిగా మద్దనకుంటప్ప సోమవారం జరిగిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మండలపల్లి ప్రాథమిక సహకార బ్యాంకు అధ్యక్షుడు మద్దనకుంటప్ప, డైరెక్టర్లు ప్రకాష్ సమలింగప్పల చేత ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ రాష్ట్రాన్ని గత ఐదేళ్లు పాలించిన వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రాన్ని లూటీ చేశారని.. రాష్ట్రంలోని దళితులు వెనుకబడిన వర్గాల కార్పొరేషన్ నిర్వీర్యం చేసి దళితులు వెనుకబడి మార్గాల కు తీవ్రమైన అన్యాయం చేసి చరిత్రలో దళితులు వెనుకబడిన వర్గాల ద్రోహిగా జగన్ మోహన్ రెడ్డి నిలిచిపోయారని అన్నారు. వారి ప్రభుత్వాలలో రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి కొంటుపడిందని ఎన్నో కంపెనీలు రాష్ట్రానికి వచ్చి వారి వేధింపులకు తాళలేక ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయాయని దీంతో లక్షలాదిమంది యువతకు ఉద్యోగ అవకాశాలు లేకుండా పోయాయని ధ్వజమెత్తారు. నియోజకవర్గంలో రెండు రిజర్వాయర్లతో పాటు హంద్రీనీవాకు కాలువను కూడా పూర్తి చేసి త్వరలోనే అన్ని చెరువులకు నీటిని నింపుతామని తెలిపారు. మండలపల్లి ప్రాథమిక సహకార వ్యవసాయ సంఘం ద్వారా రైతులు రుణాలు తీసుకొని సద్వినియోగం చేసుకొని తమ జీవన ప్రమాణాలు మెరుగుపరుచుకోవాలన్నారు.

నలుగురిపై పిచ్చికుక్క దాడి..

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని దొడ్డేరి గ్రామంలో సోమవారం ఉదయం రెండు పశువులు నలుగురు వ్యక్తుల పై పిచ్చి కుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది ఉదయం ప్రజలు కాలకృత్యాలు తీర్చుకునేందుకు తోటల వద్దకు వెళుతుండగా పిచ్చి కుక్క వేరే గ్రామం నుంచి వచ్చి తిప్పన 65"సం " సన్నరంగమ్మ24"సం" ఓబుళమ్మ 60 "సం" హనుమంతరాయప్ప 30 "సం" పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది దీన్ని గమనించిన స్థానికులు 108 వాహనంలో రొళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పిచ్చి కుక్కను కొట్టి చంపారు పశువులకు వైద్య సిబ్బంది వ్యాక్సిన్ వేశారు.వీరికి వైద్యులు డాక్టర్ సృజన డాక్టర్ సాయి కులదీప్ ప్రథమ చికిత్స అందించారు. ప్రస్తుతం వీరి ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు..

త్వరలోనే కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు ..

టిడిపి ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రజలు తమ వద్దకు వచ్చి చెప్పిన ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని.. ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ తెలిపారు. సోవారం ధర్మవరం పట్టణంలో మూడవ రోజు మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. 37వ వార్డులోని మారుతీనగర్ పార్క్, 38వ వార్డు కొత్తపేట రైల్వే స్కూల్ వద్ద, 39వ వార్డు రాంనగర్ సచివాలయం వద్ద, 40వ వార్డు తారక రామాపురం డిగ్రీ కళాశాల వద్ద గ్రీవెన్స్ నిర్వహించారు. 39వ వార్డు మినహా మిగిలిన మూడు చోట్ల పరిటాల శ్రీరామ్ స్వయంగా పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. రెవెన్యూ, మున్సిపల్, సచివాలయం సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలపై పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. వికలాంగులు తమ సమస్య చెప్పుకునేందుకు రాగా.. శ్రీరామ్ స్వయంగా వారి వద్దకు వెళ్లి అర్జీలు స్వీకరించారు. సమస్యలను తూచా తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ముఖ్యంగా ఇళ్లు, ఇళ్ల పట్టాలు, హౌస్ మ్యాపింగ్, విద్యుత్ సమస్యలు, సంక్షేమ పథకాలు సాంకేతిక కారణాలతో అందని అర్జీలు అధికంగా వచ్చాయన్నారు. సాంకేతిక కారణాలతో పథకాలు అందని వాటికి పరిష్కారం చూపుతున్నా మన్నారు. కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు కావాలని చాలా మంది అడుగుతున్నారని.. ఇప్పటికే వీటికి సంబంధించిన కసరత్తు కూడా పూర్తైందన్నారు. త్వరలోనే పంపిణీ చేస్తామన్నారు.

వైసీపీ నుండి బీజేపీలోకి చేరిక

విశాలాంధ్ర, తాడిమర్రి : వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా తాడిమర్రి మండల వైసీపీ నాయకులు బీజేపీలోకి చేరారు. సోమవారం ఆ పార్టీ తాడిమర్రి మండలం కన్వీనర్ ఆధ్వర్యంలో వైస్ ఎంపీపీ నరసింహం పల్లి కృష్ణమ నాయుడు నిడిగిల్లు, మాజీ సర్పంచ్ వెంకట నాయుడు, తాడిమర్రి వైసిపి వార్డు మెంబర్ గోవిందు, గంగులప్ప వీరి మిత్రబృందం దాదాపు 50 మంది చేరారు. వీరికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు జి.మోహన్ శేఖర్, కండువా వేసి పార్టీలో చేర్చుకున్నారు. మండల పరిధిలోని గ్రామాల్లో కార్యకర్తలు అంతా సైనికుల్లా పనిచేసి బీజేపీని అగ్రస్థానంలో నిలపాలని కోరారు. పార్టీలో చేరిన వారికి తాడిమర్రి మండల నాయకులకు జి మోహన్ శేఖర్ తెలిపారు

31న మంత్రి సత్యకుమార్ యాదవ్ పర్యటన

విశాలాంధ్ర బ్యూరో-శ్రీ సత్యసాయి/ధర్మవరం: రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ జిల్లాలో ఈ నెల 31, ఆగస్టు 1వ తేదీల్లో రెండు రోజుల పాటు పర్యటించనున్నట్లు కలెక్టర్ టీ.ఎస్. చేతన్, ఎన్‌డీఏ కార్యాలయ ప్రతినిధులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి 31వ తేదీ ఉదయం 7:00 గంటలకు బెంగళూరు నుండి రోడ్డు మార్గాన బయలుదేరి, 9:30 గంటలకు పుట్టపర్తికి చేరుకుంటారు. అనంతరం ఉదయం 10:00 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు, పుట్టపర్తిలో స్థానికంగా నిర్వహించనున్న కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం సాయంత్రం 4:00 గంటలకు పుట్టపర్తి నుండి రోడ్డు మార్గాన బయలుదేరి సాయంత్రం 5:00 గంటలకు ధర్మవరం చేరుకుంటారు. ఆ రాత్రి ధర్మవరంలో బసచేస్తారు. ఆగస్టు 1వ తేదీ (శుక్రవారం) ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ధర్మవరంలో నిర్వహించనున్న ప్రభుత్వ కార్యక్రమాల్లో మంత్రి పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు.

కస్తూర్బా కాలనీ సమీపంలో బస్సులు ఆపాలి

విశాలాంధ్ర-ముదిగుబ్బ : కస్తూర్బా కాలనీ సమీపంలో బస్సులు ఆపాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ సౌత్ స్టేట్ గౌరవాధ్యక్షుడు వెంగమేష్ చౌదరి ఆర్టీసీ డిప్యూటీ ఆర్‌ఎం మధుసూదన్‌ను కోరారు. దీనిపై ఆయన బస్సులు నిలిపేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కస్తూరిబా స్కూల్ యాజమాన్యం, కాలనీ వాసులు బస్సుల విన్నపం మేరకు ఆయన డిప్యూటీ ఆర్‌ఎం దృష్టికి తెచ్చారు.

పదోన్నతి పొందిన ఏఎస్‌ఐకి సన్మానం

విశాలాంధ్ర-తలుపుల : స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న కృష్ణారెడ్డికి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌ఐగా పదోన్నత కల్పించింది. ఆయన్ను నంద్యాల జిల్లాకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ నరసింహుడు మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌లో 18 నెలలుగా ఏఎస్‌ఐగా స్థానిక ప్రజలతో ఫ్రెండ్లీగా ఉంటూ నిబద్ధతగా మన్ననలు పొందారని ఆయన్ను సన్మానించారు. కార్యక్రమంలో ఏ ఎస్సై మస్తాన్, ఈశ్వర్ నాయక్, తిరుమలేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన రథం తయారీకి విరాళం...

విశాలాంధ్ర-అమడగూరు: స్థానిక శ్రీ చౌడేశ్వరి దేవి నూతన రథం తయారీకి గంగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నారాయణరెడ్డి కుమారులు మారప రెడ్డి, శ్రీరామిరెడ్డిలు రూ.2.25 లక్షల చెక్కును సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. వారికి ఆలయ కమిటీ సంఘం ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపింది.

అక్రమ నిర్మాణాల తొలగింపు..

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్త చెరువులోనే నాలుగు రోడ్ల రహదారులలోను గతంలో మార్కింగ్ వేసిన విధంగా జేసీబీలతో భవనాలను తొలగింపు కార్యక్రమాన్ని సోమవారం యధావిధిగా నిర్వహించారు. రెండు రోజులుగా ఈ కార్యక్రమాన్ని ఆర్డీఓ సువర్ణ, జిల్లా ఆర్‌ఎంబి ఎస్సీ సంజీవయ్య, పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు . పుట్టపర్తి రోడ్డు పెనుగొండ రోడ్డు ధర్మవరం రోడ్డు లో ఉన్న బిల్డింగులను జెసిబి ల తొలగించి వాటిని ట్రాక్టర్లు ద్వారా తరలించారు. కొందరు బిల్డింగ్ యజమానులు తొలగించుకుంటామని వినతి పూర్వకంగా గడువు కోరారు. పెనుగొండ రోడ్డులో హెూటల్ వెల్డింగ్ షాపులు చిరు దుకాణాలు నిర్వహించుకున్న దాదాపు 100 మంది ప్రత్యామ్నాయ మార్గాలను చూపించాలని కోరారు. తహసీల్దార్ బాలాంజనేయులు, ఆర్‌ఐ కిరణ్, ఆర్అండ్‌బి జెఈ పొన్నూరు స్వామి సర్వేర్ సురేష్, వీఆర్ఓ నజీర్, కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

విశాలాంధ్ర-ఓడిసి రూరల్: వ్యవసాయంలో ప్రతి రైతు యాజమాన్య పద్ధతులు పాటిస్తూ పంటలు సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకుతెలియజేశారు సోమవారం కొండకమర్ల రైతు సేవా కేంద్రం నందు రైతులకు శిక్షణ కార్యక్రమాన్నీ నిర్వహించారు.

ఎస్‌బీఐ బ్యాంకులో భారీ చోరీ

విశాలాంధ్ర-హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని తూముకుంట చెక్‌పోస్టు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఎస్‌బీఐ బ్యాంకు లో భారీ చోరీ జరిగినట్లు సోమవారం విలేకరులతో డి.ఎస్.పి తెలిపారు. బ్యాంకు వెనుక వైపు నుంచి కిటికీ గ్రిల్ గ్యాస్ కట్టర్ తో కట్ చేసి, లోపలికి చొరబడి భారీ మొత్తంలో నగదు బంగారం దొంగలించారన్నారు. ఎంత మొత్తం చోరీకి గురైందన్న విషయాన్ని క్లూటీమ్స్ దర్యాప్తు అనంతరం వివరాలు వెల్లడించనున్నారన్నారు. ఉదయం నుంచి డిఎస్పి మహేష్, టూ టౌన్ సీఐ అబ్దుల్ కరీం, రూరల్ సిఐ జనార్ధన, రూరల్ అప్గ్రేడ్ ఎస్సై ముని ప్రతాప్, వన్టౌన్ ఎస్‌ఐ శ్రీధర్, సిబ్బంది విచారణ చేస్తున్నారు.

స్మశాన వాటికకు దారి చూపండి

విశాలాంధ్ర-చిలమత్తూరు : మండల పరిధిలోని దేమకైతెపల్లి పంచాయితీ కొర్లకుంట ఎస్సీ కాలనీవాసులు సోమవారం రెవెన్యూ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డిప్యూటీ తహసీల్దార్ జగన్నాథ్‌కు శ్మశాన వాటికకు దారి చూపాలని సోమవారం వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఆయన ఈ విషయం పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు. కాలనీవాసులు ఈశ్వర్, గోపాల్ కృష్ణ, నరేంద్ర,. నరసింహమూర్తి, జగన్నాథ్, వేణు, గోపాల్, పాల్గొన్నారు.

వైఎస్‌ఆర్ హయాంలోనే సంక్షేమం

విశాలాంధ్ర-నల్లమాడ : దివంగత మహానేత మాజీ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డితోనే సంక్షేమ పథకాలు అందరికీ అందాయన పుట్టపర్తి మాజీ వైసీపీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో మాజీ డీలర్ కేశవరెడ్డి నివాసం వద్ద బాబు షూరిటీ బాబు మోసం గ్యారెంటీ కార్యక్రమం సర్పంచ్ ప్రసాద్, మండలం కన్వీనర్ సిటిబాల ఆదినారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథి మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ 104,108, ఉచిత విద్యుత్, ఫీజు రీఎంబర్సుమెంట్, తదితర పథకాలు ప్రవేశపెట్టిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డికే దక్కిందన్నారు. కూటమి ప్రభుత్వం పుట్టపర్తి నియోజకవర్గంలో సంక్షేమ పథకాల అభివృద్ధిలో విఫలమైందన్నారు. ఎంపీపీ వైస్ చైర్మన్ కె.సూర్యనారాయణ, సర్పంచ్‌లు ప్రసాద్, కుళ్లాయప్ప, బొజ్జేనాయక్, మాజీ కన్వీనర్ పొరలు రమణ, నాయకురాలు జయమ్మ, మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు రాజేంద్రనాయక్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 29, జూలై 2025

పయ్యావుల శ్రీనివాసులుకు సన్మానం

విశాలాంధ్ర-ఉరవకొండ : విడపనకల్లు మండలం హావలిగి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందించిన టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులను సోమవారం ఆ గ్రామస్తులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రి పయ్యావుల కేశవ్, పయ్యావుల శ్రీనివాసులు సహాయ సహకారాలతో తమ గ్రామం అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు.

అంధకారంలో పెద్ద ముష్టురు ఎస్సీ కాలనీ

విశాలాంధ్ర-ఉరవకొండ : మండల పరిధిలోని పెద్ద ముష్టురు గ్రామం ఎస్సీ కాలనీవాసులు అంధకారంలో బయందోళన మధ్య జీవనం సాగిస్తున్నారు. ఎస్సీ కాలనీలో వీధిలైట్లు గత పది రోజుల నుంచి లేకపోవడంతో ఇండ్లలో నుంచి బయటకు రావాలంటే ఆందోళన చెందుతున్నారు. రాత్రిపూట చిన్న పిల్లలు ఆడుకోవడానికి బయటకు రావాలన్న కాలనీలోని ఆయా వీధుల గుండా వెళ్లాలన్న విషపురుగులు, పాములు, తేళ్లు ఎక్కడ సంచరిస్తున్నాయని బిక్కు బిక్కుమంటూ వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని కొంతమంది వ్యక్తులు తెలిపారు. అధికారులు తక్షణమే స్పందించి వీధి దీపాలు వెలిగాలా చూడాలని కోరారు.

బీబీ జైనబ్బి ఉరుసు పోస్టర్ విడుదల

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పట్టణంలో ప్రసిద్ధ గాంచిన శ్రీ హజరత్ బీబీ జైనబ్బి అమ్మవారి ఉరుసు పోస్టర్లను దర్గా కమిటీ సభ్యులు సోమవారం టిడిపి సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు చేతుల మీదుగా విడుదల చేయించారు, ఈ సందర్భంగా దర్గా కమిటీ సభ్యులు పయ్యావుల శ్రీనివాసులు ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆగస్టు 20వ తేదీన అమ్మవారి ఉరుసుకు సంబంధించి గంధం కార్యక్రమం, 21 ఉరుసు, 22 జియారత్ కార్యక్రమాలు ఘనంగా జరుగుతాయని ఈ ఉరుసు ఉత్సవాల్లో పాల్గొనాలని పయ్యావుల శ్రీనివాసులను వారు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ ప్రెసిడెంట్ హెూతురు భాష, వైస్ ప్రెసిడెంట్ బ్యాళ్ల ప్రసాద్, సభ్యులు గంగవరం శర్మస్ వల్లి మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్సీ హాస్టల్‌లో మౌలిక వసతులు లేక అవస్థలు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండలోని ఎస్సీ హాస్టల్ లో మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్రమైన అవస్థలు పడుతున్నారని ప్రోగ్రెస్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు హిరణ్య పేర్కొన్నారు. సోమవారం విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో హాస్టల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సీ హాస్టల్లో కనీసం మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కనీసం టాయిలెట్‌లకు నీరు సరఫరా లేకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా విద్యార్థులకు మెనూ అమలు చేయాలని కాస్మోటిక్ చార్జీలు పెంచి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో అధికారుల నిర్లక్ష్యం వహిస్తే తల్లిదండ్రులు కలుపుకోని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రెస్ స్టూడెంట్స్ ఫెడరేషన్ కమిటీ నాయకులు సాయికుమార్, ప్రిన్స్, జాన్, కుల్లాయి స్వామి, యోహాన్ తదితరులు ఉన్నారు.

ఉచితంగా నోటు బుక్కులు పంపిణీ

విశాలాంధ్ర-తలుపుల: మండల పరిధిలో ఉన్న ఓబుల్ రెడ్డి పల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల నందు 1 వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, పలుకలు మరియు పెన్నులు రూలర్ డెవలప్మెంట్ ఫ్రెండ్స్ ట్రస్ట్ ద్వారా అందజేశారు. వీటిని ఉద్దేశించి ట్రస్ట్ సభ్యుడు మన్సూర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉండే ప్రజలు ఎప్పుడైతే బాగా చదువుకొని ఉన్నత స్థాయికి వెళతారో అప్పుడు ఆ ఊరితో పాటు దేశం కూడా అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని విద్యార్థులకు తెలియజేశారు. అలాగే విద్యార్థులకు ఎటువంటి సమస్య వచ్చినా ఈ ట్రస్టు ఎప్పుడు కి సహకారం అందిస్తుందని తెలియజేశారు. రెండు రోజుల క్రితం మారుమూల ప్రాంతమైన ఎగువనిగిడిలో చదివే విద్యార్థులకు కూడా పుస్తకాలు అందజేశారని తెలియపరిచారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-శింగనమల: విద్యార్థి ఉద్యమ వేగుచుక్క ఎస్ఎఫ్ఐ మండల మహాసభను సోమవారం శింగనమల ప్రభుత్వజూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాచేపల్లి సూర్యప్రకాష్, తరిమెల గిరిలు హాజరై మాట్లాడారు. విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం శింగనమల మండల కేంద్రంగా అనేక ఉద్యమాలు నిర్వహించిందన్నారు. విద్యార్థి ఉద్యమాలలో భాగంగానే మండల కేంద్రంలో దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న ప్రభుత్వ బాలికల వసతిగృహాన్ని ప్రారంభించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారన్నారు. అదేవిధంగా జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనంతో పాటు పాఠ్యపుస్తకాలు జూనియర్ కళాశాల విద్యార్థులకు అందేలా కృషి చేశామన్నారు. ఎస్ఎఫ్ఐ నూతన మండల కార్యదర్శిగా నవీన్, అధ్యక్షులుగా ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా అమృత రాజ్, చరణ్,సహాయ కార్యదర్శిగా భాస్కర్, ఏడుగురిని మండల కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నామన్నారు. కార్యక్రమంలో హర్ష, బాబు, కిరణ్, ఉదయ్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి..

నాయకులతో మమేకమైన మంత్రి సవిత

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండలోని క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గం పరిధిలోని పరిగి మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళిశాఖ మంత్రి సవితమ్మ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని.. రోడ్లు, మంచినీటి వ్యవస్థ, విద్యుత్ మొదలైన మౌలిక సదుపాయాల గురించి ప్రజలకు వివరించాలని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలిపారు. స్థానికంగా సమస్యలు ఏవైనా ఉంటే అక్కడికక్కడే పరిష్కరించుకోవాలని ప్రజలకు ఎల్లవేళల అందు బాటులో ఉండాలని నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

ఏడాది పాలనలో రైతులకు బాబు చేసిందేం లేదు

విశాలాంధ్ర-నంబులపూలకుంట: ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని సోమవారం ఏపీ రైతు సంఘం మండల నాయకులు తహసీల్దార్ దేవేంద్ర నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. జిల్లా కమిటీ సభ్యులు నాగిరెడ్డి మాట్లాడుతూ ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో రైతులు మోసపోయారని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతు ఖాతాలో ఇరవై వేల రూపాయలు ఇస్తామన్న చంద్రబాబు ముఖం చాటేసాడని,ఆడబిడ్డ నిధి ఏమైంది అని ప్రశ్నించారు. ప్రస్తుతం రైతులు వర్షాభావ పరిస్థితుల్లో అల్లాడుతున్నారని, బ్యాంకు రుణాలు మొత్తం మాఫీ చేయాలని, వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని,జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి చలపతి, సెక్రటరీ స్వామిరెడ్డి, బాబాఫక్రుద్దీన్, చిన్నమల్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, నరసిం హులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను వంచించడం బాబుకు కొత్తేమీ కాదు

బాబుషూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ రంగారెడ్డి

విశాలాంధ్ర-నంబులపూలకుంట: ప్రజలను వంచించడం బాబుకు కొత్తేమి కాదని వైసీపీ మండల కన్వీనర్ కొత్త రంగారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని పడమర నడిమిపల్లి, వెలిచలమల, అరవవాండ్లపల్లి, గూటిబైలు, ఎదురుదోన గ్రామాలల్లో ఇంటింటికి చంద్రబాబు వంచన కార్యక్రమం మండల వైసీపీ కన్వీనర్ కొత్త రంగారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బియస్ మక్బూల్ అహ్మద్ ఆదేశాల మేరకు పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురుంచి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని గత ప్రభుత్వం పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిందని తెలిపారు. అమలు చేయలేని హామీలు ఎన్నికల మానిఫెస్టోలో పొందుపరిచి అధికారం చేపట్టాక వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. సంవత్సర కూటమి పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ నడింపల్లి సర్పంచ్ వెంకటేష్, మేకల చెరువు సర్పంచ్ సరిత, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోవింద నాయక్, నాయకులు నీలకంఠ రెడ్డి,మాజీ ఎంపీటీసీ ఈశ్వర్‌రెడ్డి, ప్రశాంత్, అమర్నాథ్ రెడ్డి, అంజి, చెన్న కృష్ణారెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, రమణయ్య, నాగిరెడ్డి, రామంజులు, వెంకట్ రెడ్డి, హుస్సేన్ పీరా, ఈశ్వర్ రెడ్డి, సుబ్బిరెడ్డి, నరేష్, ఉపేంద్ర, కేశవ, రంగారెడ్డి, సిద్ధారెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయండి

ఆర్గనైజింగ్ సెక్రటరీ వజ్రభాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర - అగళి : వైసీపీ బలోపేతానికి సమిష్టిగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆర్గనైజింగ్ సెక్రటరీ వజ్రభాస్కర్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని ఇనగలూరు గ్రామపంచాయతీ లో సోమవారం వైసీపీ నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తాలూకా సమన్వయకర్త ఈరలకప్ప కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్ మాజీ కన్వీనర్ మహేంద్ర, జిల్లా ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి జై కుమార్ ఆధ్వర్యంలో కార్యకర్తలు నాయకుల సమావేశాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఈరలక్కప్ప కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాలలో వైఎస్ఆర్సిపి నాయకులు సమిష్టిగా ఉండి కార్యకర్తలకు అండగా నిలవాలని గ్రామాలలో గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి ప్రజా సమస్యల పైన పోరాటం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ (యాక్టివిటీ) తాలుక సమన్వయకర్త ఈరలకప్ప మండల అధ్యక్షుడు స్టూడియో శ్రీనివాస్ మాజీ అధ్యక్షుడు మహేంద్ర, జిల్లా ఆర్గనై జేషన్ సెక్రెటరీ జయకుమార్ మాజీ సింగల్ విండో అధ్యక్షులు జయరామప్ప, సర్పంచులు మంజుల నటరాజు, ముద్దరాజు, బసవరాజ్ సోషల్ మీడియా కన్వీనర్ సికె నారాయణ, డ్రైవర్ కృష్ణ పాల్గొన్నారు.

పనులను పరిశీలించిన కేంద్ర పరిశీలకులు దయాకర్ రెడ్డి

విశాలాంధ్ర-నంబులపూలకుంట : మండలంలో కేంద్ర నిధులతో చేపట్టిన వాటర్ షెడ్ నిర్మాణాలను, ఉపాధి హామీ ద్వారా చేపట్టిన పనులను, సచివాలయాలను గ్రామీణ అభివృద్ధి పనులను సోమవారం జాతీయ స్థాయి పర్యవేక్షణ బృంద నాయకుడు దయాకర్ రెడ్డి తన బృందంతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయంలో ఉపాధి హామీ పనులకు సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు.ఎన్ పి కుంట సచివాలయం - 2 లో నిర్మించిన సోలార్ ప్యానెళ్లను పరిశీలించి పనితీరుని పంచాయతీ కార్యదర్శి రమేష్ నాయుడుని అడిగి తెలుసుకున్నారు. 3.69 లక్షల రూపాయలతో నిర్మించిన సోలార్ వ్యవస్థ పనిచేయట్లే దని మరమ్మతు చేయించుకోవాలని సూచించారు.వాటర్ షెడ్ నిర్మాణం వలన కలిగిన ప్రయోజనాలను రైతులకు అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో డ్వామా పిడి విజయప్రసాద్,ఎపిడి కృష్ణ చైతన్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ రవీంద్రారెడ్డి, టిఎ శ్రీనివాసులు, వాటర్ షెడ్ చైర్మన్ పాలగిరి బాషా మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా వసుంధర దేవి జన్మదిన వేడుకలు..

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల పరిధిలోని కొడికొండ చెక్‌పోస్ట్ సమర్థనం ట్రస్ట్‌లో సోమవారం ఎమ్మెల్యే బాలయ్య సతీమణి వసుంధర దేవి జన్మదిన వేడుకలు హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మెంబర్ శ్రీదేవి ఆధ్వర్యంలో ఘనముగా దివ్యాంగుల సమక్షంలో నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కన్వీనర్ శ్రీనివాస్ యాదవ్ హాజరై విద్యార్థుల చేత కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు, అనంతరం ట్రస్టుకు రహదారి ఇబ్బందిగా ఉందని తెలియడంతో పై వారితో సంప్రదించి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తామని నాయకులు వాగ్దానం చేశారు, ఇకపోతే లక్ష్మీనారాయణ యాదవ్ విద్యార్థిని విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు, ట్రస్టుకు కన్వీనర్ బియ్యం రెండు ప్యాకెట్లు అందజేశారు, దీంతో మాజీ ఎంపీపీ గౌరీ శంకర్ నాలుగు పాకెట్లు, విశ్వనాథ్ రెడ్డి రెండు పాకెట్ల బియ్యం ట్రస్టుకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అంజనప్ప, సింగల్ విండో అధ్యక్షురాలు చెన్నమ్మ, లక్ష్మీ దేవమ్మ, భయపరెడ్డి, నాగార్జున, సురేంద్ర, రాజు, చంద్ర, మంజు, నారాయణస్వామి పాల్గొన్నారు.

నిరుద్యోగ యువల బ్యాంకు రుణాల కోసం దరఖాస్తు చేసుకోండి..

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని క్రిస్టియన్, మరియు మైనార్టీ సోదరులు నిరుద్యోగ యువతీ యువకులు బ్యాంకులలో రుణం పొంది స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవడానికి నగర పంచాయతీ పరిధిలోని మైనార్టీ సోదరులు బ్యాంకు రుణం కోసం ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని నగర పంచాయతీ కమిషనర్ సతీష్ కుమార్ ప్రకటన విడుదల చేశారు.

ఘనంగా బసవేశ్వర స్వామి వార్షికోత్సవం

వేడుకల్లో పాల్గొన్న జడ్పీటీసీ ఉమేష్

విశాలాంధ్ర - అగళి : మండల పరిధిలోని జంగమరపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ బసవేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం వార్షికోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రతిఏటా శ్రావణమాసంలో స్వామివారి వార్షికోత్సవ వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగా సోమవారం ఉదయం సుప్రభాత సేవలతో ప్రారంభమైన కార్యక్రమం స్వామివారిని వివిధ పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో జెడ్పిటిసి ఉమేష్ క్లస్టర్ కో కన్వీనర్ శివన్న, మాజీ బీసీ సెల్ అధ్యక్షులు రాజగోపాల్, క్రిష్ణప్ప, శివన్న,రాజప్ప, లోక్నాథ్, గంగప్ప, బాబు తదితరులు పాల్గొన్నారు. వార్షికోత్సవ వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

నూతన ఎస్సైగా ప్రదీప్ రాజ్ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-అమడగూరు: స్థానిక మండల పోలీస్‌స్టేషన్‌లో సోమవారం నూతన ఎస్సైగా ప్రదీప్‌రాజ్ భాధ్యతలు చేపట్టారు. చిత్తూరు జిల్లా పుత్తూరు మండలానికి చెందిన ఆయన 2024 బ్యాచ్‌లో ఎస్ఐగా ఎంపిక అయ్యానని, అనంతపురం జిల్లాలో శిక్షణ పూర్తి చేసుకుని, ఉన్నతాధికారుల ఆదేశాలా మేరకు ఇక్కడ భాధ్యతలు చేపట్టినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలను పరిరక్షిస్తానన్నారు. మండల వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిభందనలు తప్పక పాటించాలని పేర్కొన్నారు.

రైతులకు సమస్యలు లేకుండా చూడాలి

విశాలాంధ్ర, పెనుకొండ : ఇరిగేషన్ శాఖ నుండి రైతులకు, ప్రజలకు ఎటువంటి సమస్యలు రాకుండా చూసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు మంత్రి సవితమ్మ ఆదేశించారు. పెనుకొండ లోని క్యాంపు కార్యాలయం నందు ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష చేశారు.రైతులకు, సామాన్యులకు అవసరమైన నిత్యావసరాలకు నీరు, తాగునీరు, వ్యవసాయానికి సాగునీరు అందించే పలు అంశాలపై పెనుకొండ నియోజకవర్గంలో అన్ని చెరువు లకు నీరందించడానికి తీసుకోవలసిన చర్యలు గురించి చర్చించారు.హంద్రీనీవా కెనాల్ నుంచి నిర్మించాల్సిన ఫీడర్ ఛానల్ గుర్తించి వాటికి అవసరమైనటువంటి నిధులను ఏ విధంగా సమకూర్చాలి, వాటికీ ఎంత నిధులు అవసరమవుతాయి అన్ని వివరాలు అందించాలని కోరారు.

ఆకట్టుకున్న మానస కళా కేంద్రం నృత్య ప్రదర్శన..

విశాలాంధ్ర-ధర్మవరం: అనంతపురం పట్టణమునందు ఉన్న శిల్పారామం వేదికలో వారాంతర కార్యక్రమంలో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన మానస నృత్య కళా కేంద్రం వారి శిష్య బృందం యొక్క నృత్య ప్రదర్శన అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. శిష్య బృందంలో 15 మంది నిర్వహించిన ప్రత్యేక చూపురులను ఆకట్టుకుంది. అనంతరం శిల్పారామం ఏవో గురువు మానసను ఘనంగా సత్కరించారు. తదుపరి శిశు బృందం కు ప్రశంసా పత్రాలను అందజేశారు. శిల్పారామం ఏవో మాట్లాడుతూ అతి చిన్న వయసులో గురువు మానస నృత్యాన్ని నేరవడమే కాక ఎంతోమంది చిన్నారులను తీర్చిదిద్దడం నిజంగా గర్వించదగ్గ విషయమని తెలుపుతూ మానసాను వారు అభినందించారు.

ఘనంగా వసుంధర దేవి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల పరిధిలోని కొడికొండ చెక్ పోస్ట్ సమీపంలోని విశ్వ శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో సోమవారం మండల కోఆర్డినేటర్ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాలయ్య సతీమణి వసుంధర దేవి జన్మదిన వేడుకలు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కన్వీనర్ శ్రీనివాస్ యాదవ్ హాజరై, నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో చిన్నారుల చేత కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు, అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంజనప్ప, బాలాజీ, శ్రీనివాస్ రెడ్డి, నందీష్, శ్రీదేవి, చెన్నమ్మ, లక్ష్మీ దేవమ్మ, గంగాధర్, ముద్దన్న, మల్లికార్జున, భయపరెడ్డి, నారాయణ స్వామి, తదితరులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవోదయ ప్రవేశ పరీక్షలకు దరఖాస్తులు చేసుకోండి..

విశాలాంధ్ర-కొత్తచెరువు: జిల్లా వ్యాప్తంగా జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రవేశానికి 2026. 27 కి ఆరవ తరగతిలో చేరదానికి అర్హులైన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని. జిల్లా డిఇఓ కృష్ణప్ప, తెలిపారు. ఈ ఎంపిక పరీక్షను ఎన్ వి ఎస్ తరఫున సిబిఎస్సి నిర్వహిస్తుందన్నారు. సత్యసాయి జిల్లాలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు జులై 29వ తేదీ లోపల ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్‌లోని కాపర్ వైర్ చోరీ

విశాలాంధ్ర-నల్లమాడ: మండలంలోని చౌటకుంటపల్లి గ్రామానికి చెందిన కె.నాగరాజు అనే రైతుకు సంబంధించిన వ్యవసాయబోరు బావి వద్ద నిర్మించిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లోని కాపర్ వైరును పగులగొట్టి అపహకరించినట్లు సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్లో పిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామన్నారు.

సింగల్ విండో అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మద్దనకుంటప్ప

విశాలాంధ్ర-గుడిబండ : మందలపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా మద్దనకుంటప్ప పదవి పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ మూర్తి, గుణేమోరబాగల్ సర్పంచ్ నారాయణప్ప క్లస్టర్ ఇంచార్జ్ బాలేపల్లి రాజు, జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు మంజునాథ్, మైనార్టీ నాయకుడు షబ్బీర్ తదితరులు హాజరయ్యారు. ఈ క్రమంలో గుణేమోర బాగల్ సర్పంచ్ నారాయణప్ప క్లస్టర్ ఇంచార్జ్ బాలేపల్లి రాజు సోదరులు మద్దెనకుంటప్పను సన్మానించారు.